## బిజెపి విధానాలను ఎండగట్టడంలో

# కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు విఫలం

◆ బిజెపిపై పొలిటికల్ ఫైట్ జరగాలి ◆ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

◆ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యమే ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాదానికి కారణం




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 25:-** రాష్ట్రానికి ప్రమాదకరంగా మారబోతున్న బిజెపి విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు విఫలం చెందాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మాయ మాటలతో, మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలుపొందాలని బిజెపికి చూస్తుందని అందులో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. బిజెపికి తామే ప్రధాన శత్రువు అని, తమ పార్టీ మాత్రమే అడ్డుకుంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్రంలో బిజెపి అడ్డుకోలేకపోతుందని విమర్శించారు. కేవలం బిఆర్ఎస్ పార్టీని విమర్శించడమే తప్ప బిజెపి విధానాలను ఎండగట్టడం లేదని ధ్వజమెత్తారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు బిజెపికి బిఆర్ఎస్ సహకరిస్తుందని కాంగ్రెస్ చెప్పడం, కాంగ్రెస్ బిజెపిలు రెండు ఒకటేనని బిఆర్ఎస్ చెప్పడతో ఒకరికొకరు విమర్శ చేసుకుంటున్నారే తప్పా బిజెపిని సైద్ధాంతిక, రాజకీయపరంగా విమర్శించడం లేదని ఎద్దేవ చేశారు. ఇదే విధంగా కొనసాగితే తెలంగాణకు బిజెపి ప్రమాదం పొంచి ఉంటుందని ప్రధాన రాజకీయ పార్టీలు బిజెపిని అడ్డుకునేందుకుల్ ప్రయత్నించాలని సూచించారు. భవిష్యత్తులో బిజెపి పై పొలిటికల్ ఫైట్ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రమాదంపై తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. రాజస్థాన్ లో ఓ చిన్న కేసు విషయంలో పోలీసులు అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఆరు నెలల చిన్నారి చావుకు కారణం అయ్యారని, ముస్లిం వ్యతిరేకంగా పాలన చేయడమే ఆ పార్టీ లక్ష్యమన్నారు. మోడీ ప్రభుత్వం ఫాసిస్టు లక్షణాలు కలిగి ఉందని చెప్పారు. రేవంత్రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కేవలం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ పైనే ఏదో గొప్పలు చేసినట్టు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. 50శాతం రిజర్వేషన్ దాటవద్దని సుప్రీంకోర్టు చెప్తున్నా ఆ విషయం దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో బీసీ కులగణన ఆమోదం పొందదనే దృష్టితోనే బీసీ కులగణన చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వ నాటకమని విమర్శించారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు.ప్రభుత్వ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నామన్నారు. సొరంగ మార్గం తవ్వేటప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని విమర్శించారు.చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వ తీరు ఉన్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సొరంగ పనులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కూడా ఒరగబెట్టిందేమి లేదన్నారు.ప్రధాన పార్టీలు పరస్పర విమర్శలు మాని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఎం ఖమ్మం, నల్గొండ జిల్లా కార్యదర్శులు నూనె నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డి.మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, ఎండి సలీం, నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, కోడిరెక్క మల్లయ్య, అరుణ, పల్లా బిక్షం పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు







నవభూమి
నల్లగొండ
అనుబంధం
06 మార్చి ,2025 గురువారం పేజీలు:4
www.epaper.navabhoomi.in

## హైదరాబాద్ వేదికగా జరిగే

# ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించండి

◆ మహిళా పోరాటాలు వర్ధి






**గరిడేపల్లి-నవభూమి :**ఈరోజు గడ్డిపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రూప్ మీటింగు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షురాలు చిటికెల పద్మ గ్రామ సెక్రెటరీ పల్లెపంగు కళ్యాణి పాల్గొని మాట్లాడుతూ మహిళల మధ్య విదేశీ పూరిత మార్కెట్ మాయాజల అందాల పోటీలను నిర్వహిస్తూ మహిళలను విభజిస్తూ తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవడానికి కార్పొరేట్ శక్తులు ప్రభుత్వాలు కలిసి మహిళలని అన్ని రకాలుగా అణచివేతకు గురి చేయటానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నారని హైదరాబాదులో మే 8న జరిగే ఈ అందాల పోటీలకు వ్యతిరేకంగా పోరాడాలని-అడ్డుకుంటామని పిఓడబ్ల్యూ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అన్నారు మహిళా దినోత్సవం సందర్భంగా పిఓడబ్ల్యూ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన స్త్రీ పురుషుల మధ్య సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం లేదని' రోజు రోజుకు మహిళలపై హింస దాడులు అణచివేత పెరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు మోడీ ప్రభుత్వం పాలనలో మూఢత్వం అంద విశ్వాసాలు పితృ స్వామిక బావ జలం బలపడుతుందని వీటిని పెంచి పోషిస్తుందని అన్నారు మహిళల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న మహిళా కార్యకర్తలపై రాజ్యం ఉప చట్టాలను ఆపదిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు మహిళలంతా ఐక్యంగా ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇటుకల సుజాత చిటికెల వరలక్ష్మి నందిపాటి భూలక్ష్మి పల్లెపగు జ్యోతి పల్లెపంగు సుశీల జక్కి జ్యోతి ఎరుకల లింగమ్మ నందిపాటి లింగమ్మ ఇటుకల సైదమ్మ అమరారపు ధనమ్మ జంటకు ఇందిరా పల్లెపంగు ఉష నందిపాటి నాగమణి పరంగి లక్ష్మి నకిరేకంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇట్లు
పిఓడబ్ల్యు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు చిటికెల పద్మ పల్లెపంగు కళ్యాణి పత్రికా మిత్రులకు విప్లవ అభినందనలతో ?



# ఘనంగా ధ్వజారోహణం

## ధ్వజారోహణంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 05 :**భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల గ్రామంలోని గల శ్రీ శ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ద్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయంలో వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య గరుడ ఛాయాధివాసం , ఆవాహనం, బేరి పూజ , దేవత ఆహ్వానం, బలిహరణం మహా నివేదనం, కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతులు కోట పుష్పలత మల్లారెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్ అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గౌరవ సలహాదారు గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు ,నూకల లింగస్వామి యాదవ్ ,సభ్యులు కోట భూపాల్ రెడ్డి ,మట్టిపల్లి ఐలయ్య యాదవ్, మల్కోజు వేణుగోపాలాచారి ,మంచాల నవీన్ ,నెల కంటి లింగస్వామి యాదవ్, చుక్క దిలీప్, కోట సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, కట్కూరి వెంకటేష్ ,బోయపల్లి పురుషోత్తం రెడ్డి కోట లత ,చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత,తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు


## పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన విద్యార్థులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 05 :**బుధవారం మండలంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పురపాలక కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరగగా కాగా ఉదయం 8 గంటల నుండి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు ఆటోలలో ద్విచక్ర వాహనాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నరే. జూనియర్ కళాశాల సూపర్డెంట్ వై జ్యోతి మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 136 మందికి గాను 132 మంది హాజరు కాగా నలుగురు గైహాజరయ్యారని ఆమె తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 158 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైహాజరయ్యారని చీఫ్ సూపర్డెంట్ ఎన్ నవీన్ కుమార్ తెలిపారు.

# వటపత్రశాయికి వరహాల లాలి..



**యాదగిరిగుట్ట-నవభూమి** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అలంకార సేవోత్సవంలో భాగంగా మంగళవారం నృసింహ స్వామి ఉదయం వటపత్రశాయి అలంకారంలో దర్శనమిచ్చారు. రాత్రి హంసవాహనంలో ప్రధానాలయ మాఢవీధుల్లో ఊరేగారు.తూర్పు మాఢవీధుల్లో ప్రత్యేక వేంచేపు మండపంలో స్వామివారిని ఆస్థానం చేసి ప్రధానార్చకులు వటపత్రశాయి విశిష్టతను భక్తులకు వినిపించారు. ఆలయ అనువంశికధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కర్‌శర్మ, ప్రధానార్చకులు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరుబాట

◆ మార్చి నెలంతా అధ్యయనం, పోరాటం ◆ 24 నుంచి 26 వరకు రిలే నిరాహారదీక్షలు

◆ 27న జిల్లా కేంద్రంలో మహా ధర్నా ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5:–** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల మొత్తం పోరుబాట నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజల కోసం పనిచేసే సిపిఎం ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10వరకు అన్ని గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు అధ్యయనం చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందే విధంగా సంతకాల సేకరణ చేపట్టాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటిని రాసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజా సమస్యలను గుర్తించేందుకు ర్యాలీలు, సభలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 10 నుంచి 15వరకు అన్ని గ్రామాలలో పట్టణంలోని వార్డులలో బస్తీ ఆందోళన చేపట్టాలని కోరారు. నియోజవర్గ కేంద్రాలలో ఈనెల 24, 25, 26న రిలే నిరాహార దీక్షలు చేయాలన్నారు. మార్చి 27న జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అమలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కమ్యూనిస్టుగా ఉన్న భగత్ సింగ్ ను మతోన్మాద పార్టీలు తమ నాయకుడిగా చెప్పుకొని చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 23 న వాడవాడనా గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ చరిత్రలో యువకులకు వివరించి చైతన్యపరచాలన్నారు. హామీలు అమలయ్యేంతవరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. దీని కోసం కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఆయూబ్, నాయకులు అరుణ, కోడిరెక్క మల్లయ్య, పల్లా బిక్షం, కరిమున్నిసా బేగం, చుండూరు శ్రీను, వెంకన్న, రామారావు పాల్గొన్నారు.

# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన



**గరిడేపల్లి-నవభూమి** :ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు గరిడేపల్లి నరేష్ గారు, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.మహిళా హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ గారు మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,కార్డ్ వివరాలు,వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.లి లిసైబర్ మోసాలపైలి లి1930లి లిటోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అనిలి లివేధింపులపైలి లి100లి లికులి లిసమాచారం ఇవ్వాలని తె లిలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు కెజివిబి శైలజ గారు,మహిళా కానిస్టేబుల్ రఫీయ బేగం, పోలీస్ సిబ్బంది నాగేష్, ప్రశాంత్ , గోపీ,రాము,అవినాష్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, నాగార్జున, చారి, మరియు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు..అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**గరిడేపల్లి-నవభూమి** :నియోజకవర్గ పరిధిలోని లిగరిడేపల్లి మండలం, పరెడ్డిగూడెంలి గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరంరెడ్డి అంజిరెడ్డి తండ్రి గారు, సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి అన్నగారు లికీ,, శే,,వీరంరెడ్డి వీరారెడ్డి గారి "దశదినకర్మ" కార్యక్రమానికి హాజరై," వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో.. గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్, హుజూర్ నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు %ఖూచీ% రెడ్డి,హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, బీఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ నగేష్ రాథోడ్, మఠంపల్లి మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్, గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ లంకెపల్లి నాగార్జున,ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, కల్మలచెరువు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగురి సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బానోత్ వెంకటేశ్వర్లు, కుక్కునూరు అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు చంద్ర మౌళి,నట్టే సైదయ్య,బచ్చలకూరి శ్రీను, , సీత్ల తండా గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు నాయక్, రేగులగడ్డ తండా గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ నారాయణనాయక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బాబు నాయక్, రవీందర్నాయక్,శంకర్నాయక్ మరియు నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5:-** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. దూర ప్రాంత విద్యార్థులు వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, హనుమాన్ పేటలోని కేఎల్ఎన్ బాలికల (సాకేత) జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ సమీపంలోని సాంఘిక గురుకుల రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియేట్ బోర్డు అధికారులు ఒక్క నిమిషం ఆలస్యమైతే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమనే నిబంధన తొలగించారు. మొదటిసారి 5 నిమిషాలు ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించే నిబంధనలను ఇంటర్ ప్రథమ పరీక్ష నుంచి అమలు చేశారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్ద చెక్ అప్ చేసి లోనికి పంపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5:-** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కాగా బుధవారం మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటలోని సినప్సి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని తరగతి గదులను తిరిగి చూశా రు. పరీక్షలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు? ఒన్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ ఆన్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో ఇళ్లు లేని పేదలు ఇళ్ల స్థలాలకై ఈ నెల 8లోపు దరఖాస్తు చేసుకోవాలి

### తహసీల్దార్ హరిబాబు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5:-** మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం కోసం ఈ నెల 6 నుండి స్వీకరించనున్నామని తహసీల్దార్ ఎన్.హరిబాబు బుధవారం విలేఖరులకు తెలిపారు. గ్రామంలో అనేక మంది ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలున్నారని ఆయన తెలిపారు. ఇందుకు గాను సర్వే నంబర్ 437లో సుమారు 4.37 ఎకరాల పట్టా భూమిని గుర్తించామని ఆయన తెలిపారు. పూర్తిగా ఇల్లు లేని పేదలు కుటుంబ సభ్యుల వివరాలతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉంటే రేషన్ కార్డు జీరాక్స్ కాపీలు పెట్టి ఈ నెల 6 నుండి 8లోపు గ్రామపంచాయతీ కార్యదర్శికి గాని తహసీల్దార్ కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్ఐలు టీ.రామకృష్ణ, సత్యనారాయణలున్నారు.

## కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా

# ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి



**గరిడేపల్లి-నవభూమి** :హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏడు మండలాల్లో అతిపెద్ద మండలమైన గరిడేపల్లి సుమారుగా 56వేల జనాభా కలిగి ఉండి 46,832 మంది ఓటర్లు కలిగి 33 గ్రామపంచాయతీలు, 16 ఎంపీటీసీలు కలిగి అతిపెద్ద మండలం గా ఉన్నందున మండల కేంద్రానికి దూరంగా ఉన్న సుమారు 14 గ్రామపంచాయతీలకు కీతవారిగూడెం కేంద్రంగా ఉన్నందున గౌరవ మంత్రివర్యులు భారీ నీటి పారుదలశాఖా మాత్యులు నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు 2023 శాసనసభ ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం మేరకు కీతావారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కీతవారిగూడెం పరిసర గ్రామాలైన కాచవారిగూడెం, కాల్వపల్లి, రాయినిగూడెం, మంగాపురం, కట్టవారిగూడెం, కీతవారిగూడెం, తాళ్ల మల్కాపురం, రేగుల గడ్డ తండా, కొత్తగూడెం, లచ్యాతండ తండా,రంగాపురం,వెలిదండ, కోనాయిగూడెం, సర్వారం మొదలగు గ్రామపంచాయతీలు మరియు ఏడు ఎంపీటీసీలైన కాల్వపల్లి,రాయనిగూడెం, కీతవారిగూడెం, తాళ్ల మల్కాపురం, కొత్తగూడెం, వెలిదండ,సర్వారం, ఎంపీటీసీలుగా కలిగి ఉండి అదేవిధంగా సహకార సంఘాలు రాయినిగూడెం, మరియు వెల్దండలుగా కలిగి ఉండి మరియు మీసేవ బ్యాంకింగ్ సౌకర్యములు పరిసర ప్రాంత ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కీతవారిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ గౌరవ మంత్రివర్యులకు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము... ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి ఆనందబాబు,మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కీతా నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు తెలబాటి నరేష్,మాజీ సర్పంచులు కీతా లక్ష్మయ్య, సంకబుడ్డి నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ లు గుండు సైదులు, దాసరి వెంకటేశ్వర్లు,మాజీ వార్డ్ మెంబర్లు అమరగాని బక్కయ్య, ముత్తినేని సంజయ్ బాబు, మరియు పార్టీ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, కీత శ్రీనివాస్, కీత కోటయ్య, కీతరామయ్య,పోలంపల్లి సైదులు,గూడెపు అమరయ్య, కాత్రేవుల చిన్న సైదులు, చింతమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ యూసుఫ్







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5:** మిర్యాలగూడ పట్టణంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు కాక ఎలాంటి అభ్యంతరాలు లేని ప్లాట్లను ఎల్ఆర్ఎస్ చేయించుకుంటే 25 శాతం రాయితీ ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ బుధవారం విలేఖరులకు తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం 14,000 దరఖాస్తులు వాటిని పరిశీలించిన అనంతరం వాటిలో నిషేధిత ప్రాంతం(ప్రోహిబిటెడ్ ఏరియా), గ్రీన్ జోన్లో లేని 1, 861దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కు అర్హత ఉన్నవి ఉన్నాయని ఆయన అన్నారు. వాటితో పాటు నిషేధిత ప్రాంతంలో లేకుండా, గ్రీన్ జోన్లో లేకుండా ఉన్న వాటికి 25 శాతం రాయితీ ఇస్తూ ఆమోదం ఇస్తామని ఆయన తెలిపారు. డాక్యుమెంట్స్ అన్ని సక్రమంగా ఉంటే వెంటనే ఎల్ఆర్ఎస్ ను క్లియర్ చేస్తామని ఆయన తెలిపారు. 25 శాతం రాయితి సద్వినియోగం చేసుకోవాలని కోరుతు ఆటోలలో ప్రచారం చేస్తున్నామని, ప్రధాన కుడలుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మంగళవారం, గురువారం, ఆదివారం పన్నుల సమస్యలు పరిష్కరించేందుకు ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు రెవిన్యూ మేళా నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు

### ఎంఈఓ బాలునాయక్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5:-**మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ జడ్పి ఉన్నత పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్, ఫౌండేషన్ సభ్యులు ఫేరోజా పుట్టినరోజు పురస్కరించుకొని మార్చి 21 నుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ కార్యక్రమం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనమని, విద్య మాత్రమే అన్ని రకాల కలలను సాకారం చేసుకోవచ్చని ప్రతివిద్యార్థి కష్టపడిచదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మంచి శిక్షణపూర్తిచేసిన ఉపాధ్యాయ బృందం అందుబాటులో ఉంటుందని వారి సలహాలు సూచనలతో పరీక్షలను విజయవంతంగా రాసి మంచి గ్రేడు సంపాదించి జీవితంలో ఉన్నతశిఖరాల వైపు పయనించాలన్నారు.ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడారు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయ పడడం సంతోషకరమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయపడడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పేదరికం ఉన్నత విద్యకు అడ్డుకావద్దన్నారు. పేదవిద్యార్థుల చదువుకు తనసహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమఅతిథులు జనయేత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, డాక్టర్ బాలాజీ నాయక్, కైరళీ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ అహ్మద్ జనయేత్రీ . ఫౌండేషన్ సేవలను కొనియాడారు. పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ ,తృతీయ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు 5000 నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని విద్యార్థులు మంచి గ్రేడు సాధించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్ ,ఎల్లమ్మ, రజని, లక్ష్మి శ్రీనివాసు సైదిరెడ్డి వెంకటయ్య, విద్యార్థులు జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు యాదగిరి అమీర్ అలీ షాహిర్ రఫీ సీతారాం హనుమంతు రాజు పాల్గొన్నారు .

# ఎమ్ఈఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా మద్దెమడుగు సైదులు ఎంపికపట్ల హర్షం



**గరిడేపల్లి-నవభూమి** ఎమ్ఈఎఫ్ మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులుగా పొనుగోడు గ్రామానికి చెందిన డాక్టర్ మద్దెమడుగు సైదులు ఎంపిక కావడం పట్ల తెలంగాణ మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి అధ్యాపక వృత్తిలో కొనసాగడం గర్వకారణం అన్నారు. ఆయన అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ముందుకు సాగుతుండన్నారు. డా "బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో నడుస్తూ దళిత జాతి ఉద్ధరణకు పాటుపాడుతుండన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చెయ్యాలి



**గరిడేపల్లి-నవభూమి:**గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్య ల పరిష్కారం కొరకు ఈ నెల 7 వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యమ్ పి డి ఓ కార్యాలయాల ముందు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏర్పాటు తల పెట్టిన ధర్నా ను గ్రామ పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకుబ్ కోరారు బుధవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల వలె ప్రతినెల వేతనాలు చెల్లింపులు చేస్తామని ప్రకటించినప్పటికీ అది అమలు కాలేదు ఇప్పటివరకు ఎన్ని నెలల బకాయి వేతనాలు ఉన్నాయో ప్రతి పంచాయతీల వారీగా వివరాలు సేకరించి ఈనెల ఏడవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాల నిర్వహించి ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించాలని వెంటనే చెల్లింపులు చేయాలని హామీ తీసుకునే విధంగా ధర్నా నిర్వహించాలని కావున గ్రామ పంచాయితీ కార్మిక ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

# నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 5 :**మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని నేతాజీ మెమోరియల్ హై స్కూల్ లో బుధవారం స్వపరిపాలన దినోత్సవంఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా విధులను నిర్వహించారు. విద్యాశాఖామంత్రిగా సాయి యతిష్, ఆర్జేడిగా బిందు, ఎంపీగా దత్తు, ఎంఎల్ఏ గా లాస్య, కలెక్టర్ గా నాగులమీర, డిప్యూటీ కలెక్టర్ గా ప్రవలిక, డిఇఓగా మల్లీశ్వరి, మండల విద్యాధికారిగా కార్తీక్, ఆర్డీఓగా ఇందు, ఎంపీడీఓగా సాయికుమార్.టీచర్స్ గా సాత్విక్, రంజిత్,అనిత, నివేద,అంజి, రిషిక,విక్రమ్, సాయికుమార్, దత్తు, సాత్విక, వర్షిత, కళ్యాణీ, లల్లి, మానస, నేహా, మణికంఠ, మహదేవ్, చైతన్య, లోహిత్, రాణి, మహిత, భవ్యశ్రీ, శ్రీ రామ్. చక్కగా వారి విధులు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన వారికి బహుమతి ప్రధానం ఎంఇఓ బాలునాయక్ అందిస్తారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు భీమ్లానాయక్, టీచర్లు నూరి, అలివేలు, సునీత, కళ్యాణీ, జబీన్, వసంత, సామ్యూల్, శోభ,సత్యం, సైదమ పాల్గొన్నారు.



# చివరి దశకు చేరుకున్న సంచలన ప్రణయ్ హత్య కేసు విచారణ

## 10న తీర్పు?


**మిర్యాలగూడ మార్చి 5:నవభూమి –** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేరుమల్ల ప్రణయ్ హత్య కేసు విచారణ చివరిదశకు చేరుకుంది. ఈ నెల 10 న తుది తీర్పు నల్లగొండ రెండవ అదనపు సెషన్స్ కోర్టు, ఎస్సీ ఎస్టీ కోర్టు ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది.రాష్ట్ర వ్యాప్తంగా మిర్యాలగూడకు చెందిన ప్రణయ్ హత్యకేసు సంచలనం సృష్టించింది. 2018 సెప్టెంబర్ 14న హత్యకు పెరుమాల ప్రణయ్ గురయ్యాడు.తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్ తో ప్రణయ్ ను హత్య చేయించినాడని తిరునగరు మారుతిరావుపై ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి పిర్యాదు మేరకు మారుతిరావుతో సహా మొత్తం ఎనిమిది నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు.కేసు విచారణ నడుస్తుండగానే ఆత్మహత్యకు ఏ1 నిందితుడు మారుతీరావు పాల్పడ్డాడు.తుది తీర్పుపై ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రణయ్ కుటుంబ సభ్యులు.

# 'బోరు'న రైతన్న.. వట్టిపోతున్న బోర్లు.. అడుగంటుతున్న బావులు


**భువనగిరి-నవభూమి** :11 మీటర్లకు పడిపోయిన పాతాళగంగ జిల్లాలో కొన్నేండ్లుగా భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నాయి. ఏటా గంగమ్మ పైకి ఉబికి వచ్చింది. నాలుగు నుంచి ఐదు మీటర్ల లోతులోనే నీటి మట్టం ఉండేది. కానీ ఈ ఏడాది చెరువులు, చెక్‌డ్యామ్‌లు ఎండిపోవడంతోపాటు పలు కారణాలతో భూగర్భ జలాలు ఇంకిపోయాయి. ఫిబ్రవరిలో సగటున 10.95 మీటర్ల కిందకు వెళ్లాయి. గతేడాది కంటే ఈసారి 2.36 మీటర్ల మేర అధికంగా పడిపోయాయి. జిల్లాలోని 17 మండలాల్లో జలమట్టం గణనీయంగా తగ్గిపోయింది. సంస్థాన్ నారాయణపురంలో అత్యధికంగా 23.09 మీటర్ల లోతుకు చేరాయి. ఆత్మకూరు (ఎం)లో 18.18 మీటర్లు, బొమ్మలరామారంలో 14.06, భువనగిరిలో 12.61, రామన్నపేటలో 12.36, బీబీనగర్‌లో 12.31, ఆలేరులో 11.96, తుర్కపల్లిలో 11.76, మోటకొండూరులో 11.36 మీటర్ల దూరాన భూగర్భ జలాలు ఉన్నాయి. లక్షలు ఖర్చు చేస్తున్నా చుక్క నీరు కరువుజిల్లా రైతాంగం వ్యవసాయానికి బోర్లు, బావులే ప్రధాన ఆధారం. ప్రస్తుతం భూగర్భ జలాలు పడిపోవడంతో బోర్లు, బావులు వట్టిపోతున్నాయి. కొంత కాలం నుంచి పుష్కలంగా నీళ్లు ఉండడంతో జోరుగా పోసిన బోర్లన్నీ ఎండిపోతున్నాయి. దాంతో చేతికి వచ్చే సమయంలో పంటలు ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బోర్లు వేస్తున్నా చుక్క నీరు పడడం లేదు. కొన్నిచోట్ల 700 నుంచి 800 ఫీట్ల లోతుకు తవ్వినా ఫలితం ఉండడం లేదు. ఒక్కో రైతు రెండు నుంచి నాలుగైదు బోర్లు వేస్తున్నా ప్రయోజనం శూన్యం. ఒక్కో బోరుకు రూ.లక్ష దాకా ఖర్చు అవుతున్నది. ఈ లెక్కన రెండు నుంచి లక్షలు లక్షల వరకు వెచ్చిస్తున్నా నీళ్ల పడకపోవడంతో బోరున విలపిస్తున్నారు. చాలామంది రైతులు అప్పులు చేసి మరీ బోర్లు వేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం అందించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**భువనగిరి-నవభూమి :** వేసవికి ముందే తాగునీటికి అవస్థలు తప్పడం లేదు. భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని పెద్దమ్మ కాలనీకి వారం రోజులుగా తాగునీటి సరఫరా సరిగ్గా ఉండడం లేదు. అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో మంగళవారం సాయంత్రం మహిళలు ఖాళీ బిందెలు, బకెట్లు, నీళ్ల క్యాన్లతో భువనగిరి–గజ్వేల్ హైవేపై ఆందోళనకు దిగారు.ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి స్పందించి తాగు నీటి సమస్య పరిష్కారానికి భరోసా ఇచ్చే వరకూ ఆందోళన విరమించేది లేదంటూ భీష్మించారు. పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అవడంతో పోలీసులు వచ్చి ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావుతో హామీ ఇప్పించి ఆందోళన విరమించారు.



# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు



**నల్లగొండ-నవభూమి** :ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభమై ఈ నెల 25 వరకు కొనసాగనున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 113 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 58,228 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. గంట ముందే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని, ఒకవేళ ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తామని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. తొలిరోజు బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులు లాంగ్వేజెస్ పరీక్ష రాయనున్నారు. ఇంటర్ పరీక్షల నేపథ్యంలో మంగళవారం ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులతో సమావేశం నిర్వహించారు. పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.నల్లగొండ జిల్లాలో..పరీక్షల కోసం జిల్లాలో 52 సెంటర్లను ఏర్పాటు చేయగా 28,722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.సూర్యాపేట జిల్లాలో..పరీక్షల కోసం జిల్లాలో 32 సెంటర్లను ఏర్పాటు చేయగా ఇందులో 12 ప్రభుత్వ, 20 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 16,948 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షల కోసం 32 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 850 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో..పరీక్షల కోసం జిల్లాలో 29 సెంటర్లను ఏర్పాటు చేయగా 12,558 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఎగ్జామ్ నిర్వహణకు 29 చీఫ్ సూపరింటెండెంట్లు, 29 శాఖల అధికారులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు.

# యాదగిరీశుడికి హంస వాహన సేవ

**యాదగిరిగుట్ట-నవభూమి** యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం తెల్లవారు జామున ప్రధానాలయంలో ద్వారతోరణ పూజ, ధ్వజ కుంభా రాధన, అగ్ని ఆరాధన, మూల మంత్ర, పంచసూక్త హవనం పూజలు నిర్వహించారు. అలంకార సేవోత్సవంలో భాగంగా లక్ష్మీనరసింహ స్వామిని వంట పత్రశాయి అలంకారంలో ప్రత్యేక పల్లకిపై అధిష్ఠింపచేశారు.రుత్వికులు, వేదపండితులు స్వామివారి అలంకార సేవ ముందు దివ్య ప్రబంధ వేద పారాయణాలు, మూల మంత్రజప పఠనాలు చేశారు. అనంతరం సన్నాయి మేళంతో స్వామివారిని ప్రధానాలయ తిరుమాఢవీధుల్లో ఊరేగించారు. అనంతరం తూర్పు మాఢవీధుల్లో ప్రత్యేక వేంచేపు మండపంలో ఆస్థానం చేసి ప్రధానార్చకులు వటపత్రశాయి విశిష్టతను భక్తులకు వినిపించారు. సాయంత్రం లక్ష్మీనరసింహ స్వామిని హంస వాహనంపై అధిష్ఠింపజేసి తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు.కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, కార్య నిర్వాహణాధికారి భాస్కర్‌రావు, డీఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఆలయ ప్రధానార్చకులు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాందూరి వేంకటాచార్యులు, యాజ్ఞాచార్యులు కిరణ్‌కుమారాచార్యులు, ముఖ్య అర్చకులు మంగళగిరి నరసింహమూర్తి, ఉప ప్రధానార్చకులు, పారాయణికులు, రుత్వికులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పాల్గొన్నారు. గురువారం లక్ష్మీనరసింహ స్వామి శ్రీకృష్ణాలంకరణ సేవలో(మురళీకృష్ణుడు) భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాయంత్రం పొన్నవాహన సేవలో ఊరేగనున్నారు.

# వివరణ ఇవ్వాలని ఆదేశించిన డీపీఓ

**నల్లగొండ-నవభూమి** :సమాచారం లేకుండా విధులు బహిష్కరించారనే కారణంతో 134 మంది పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం నల్లగొండ జిల్లా పంచాయితీ అధికారి వెంకయ్య చార్జ్ మెమోలు జారీ చేశారు. ఇప్పటికే కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ ఏడాది జనవరి 17న 99 మంది, అంతకుముందు 24 మంది మొత్తం 123 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వటంతోపాటు సర్వీస్ బ్రేక్ చేసి వారిని సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఆ 123 మందితోపాటు మరో 11 మందిని కలిపి మొత్తం 134 మందికి తాజాగా డీపీఓ వెంకయ్య చార్జ్ మెమో ఇచ్చి వివరణ కోరారు.డిసెంబర్, జనవరిలోనే పలువురిపై చర్యలుజిల్లాలో 864 గ్రామ పంచాయతీలు ఉండగా ఆయా గ్రామాల్లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు పని చేస్తున్నారు. గతేడాది మార్చి నుంచి డిసెంబర్ వరకు కొంత మంది పలు కారణాలతో సెలవు పెట్టి విధులు మానేశారు. వారిలో కొందరు ఆరోగ్య సమస్యలు, మరికొందరు ఇతర ఉద్యోగాలకు ప్రిపరేషన్, తదితర కారణాలతో నెల రోజుల నుంచి 11నెలల వరకు సెలవు పెట్టి వెళ్లారు.